సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ చక్కని వేదిక

ప్రజాశక్తి - భీమవరం

ఉద్యోగుల తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు చక్కని వేదిక ఉద్యోగుల గ్రీవెన్స్ అని జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి పి.పాపారావు అన్నారు. కలెక్టరేట్లో శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ఉద్యోగుల అర్జీలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు కార్యాలయంలో వ్యక్తిగతంగా ఇబ్బందులుంటే గ్రీవెన్స్ ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు. అప్పుడే స్వేచ్ఛగా పనిచేయగలరని తెలిపారు. ప్రతినెలా మూడో శుక్రవారం నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డి.మహేశ్వర రావు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ టి.శివరామప్రసాద్, డిఎస్ఒ ఎన్.సరోజ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా ఐసిడిఎస్ అధికారి బి.సుజాతరాణి పాల్గొన్నారు.

ఇక సమరమే..!

- నేడు ఎన్నికల షెడ్యూల్ విడుదల
- ఇరు పార్టీల్లోనూ అభ్యర్థుల ఎంపిక దాదాపు పూర్తి
- పోలవరం, కైకలూరుపై వీడని సస్పెన్స్
- అభ్యర్థుల ఎంపికతో మారుతున్న రాజకీయ సమీకరణలు
- సిఎఎ పిడుగుతో టిడిపి కూటమికి ముస్లిములు దూరం
- వాలంటీర్లు ఎన్నికలకు దూరంగా ఉండాలన్న నిబంధనకు తిలోదకాలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఎన్నికల సమరానికి వేళయ్యింది. శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. అందుకు సంబంధించిన సమాచారాన్ని ముందుగానే మీడియాకు తెలియజేసింది. 2019 ఎన్నికల్లో మార్చి పదో తేదీన ఎన్నికల షెడ్యూల్ రాగా ఈసారి ఆరు రోజులు ఆలస్యంగా విడుదలవుతోంది. షెడ్యూల్ విడుదల తర్వాత పరిణామాలు మరింత వేగంగా మారే అవకాశం కనిపిస్తోంది. సుమారు నెల రోజులపాటు ఎన్నికల కురుక్షేత్రం సాగనుంది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలో 14 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాలు ఉన్నాయి. వైసిపి ఒంటరిగా పోటీ చేస్తుండగా టిడిపి, జనసేన, బిజెపి పొత్తుతో ఎన్నికల బరిలో తలపడుతున్నాయి. ఇప్పటికే వైసిపి 14 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాల అభ్యర్థులను ప్రకటించింది. అయినప్పటికీ తాడేపల్లిగూడెం, ఉండి స్థానాల్లో మార్పులు ఉండే అవకాశం ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. టిడిపి ఉండి నియోజకవర్గ నేత, మాజీ ఎంఎల్ఎ వేటుకూరి శివరామరాజు వైసిపిలోకి వెళ్లనున్నట్లు ప్రచారం సాగుతోంది. అదే జరిగితే వైసిపి తరపున ఉండి నియోజకవర్గంలో శివరామరాజు పోటీకి దిగనున్నట్లు చర్చ నడుస్తోంది. తాడేపల్లిగూడెం స్థానంలోనూ మార్పులపై చర్చ సాగుతోంది. ఇక్కడ మాజీ ఎంఎల్ఎ ఈలి నాని వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. తాడేపల్లిగూడెం నుంచి వైసిపి తరపున ఈలి నాని పోటీ చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో వైసిపి ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించినప్పటికీ ఈ రెండు చోట్ల మార్పులు జరిగే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. టిడిపి, జనసేన, బిజెపి కూటమికి సంబంధించి స్థానాల కేటాయింపుపై కొంత స్పష్టత వచ్చింది. మొత్తం 14 స్థానాల్లో ఎనిమిది చోట్ల తణుకు, ఏలూరు, ఉండి, పాలకొల్లు, ఆచంట, చింతలపూడి, నూజివీడు, దెందులూరు స్థానాల్లో టిడిపి అభ్యర్థులు బరిలో ఉన్నారు. మరో ఐదు స్థానాల్లో నరసాపురం, భీమవరం, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, పోలవరంలో జనసేన అభ్యర్థులు, కైకలూరు నుంచి బిజెపి అభ్యర్థి పోటీ చేయనున్నట్లు స్పష్టత వచ్చింది. 12 స్థానాల్లో టిడిపి, జనసేన అభ్యర్థులు ఖరారవ్వగా పోలవరంలో బరిలో ఉండే అభ్యర్థిపై జనసేన ఇంకా తేల్చలేదు. కైకలూరు నుంచి బిజెపి అభ్యర్థి ఎవరు పోటీ చేస్తారనే దానిపైనా స్పష్టత లేని పరిస్థితి నెలకొంది. ఎంపీ అభ్యర్థుల విషయంలో వైసిపి కొంత స్పష్టతతో ఉంది. నరసాపురం ఎంపీ స్థానానికి గూడూరి ఉమాబాల, ఏలూరు ఎంపీ స్థానానికి కారుమూరి సునీల్‌కుమార్ పేర్లను వైసిపి ప్రకటించింది. మార్పులు, చేర్పులు ఉండే అవకాశం లేదని చెబుతున్నారు. నరసాపురం ఎంపీ టిక్కెట్ బిజెపికి, ఏలూరు స్థానం నుంచి టిడిపి పోటీ చేస్తుందని ప్రచారం సాగుతున్నప్పటికీ స్పష్టత లేకుండాపోయింది. నర్సాపురం నుంచి బిజెపి తరపున ప్రస్తుత ఎంపీ కనుమూరి రఘురామకృష్ణంరాజు, ఏలూరు నుంచి టిడిపి తరపున యనమల రామకృష్ణుడు అల్లుడు మహేష్ యాదవ్ పేర్లు ప్రముఖంగా విన్పిస్తున్నాయి. అభ్యర్థి ఎంపికపై టిడిపి నిర్వహిస్తున్న ఐవిఆర్ఎస్ కాల్స్‌లోనూ ఇదే పేరు ప్రస్తావించిన పరిస్థితి ఉంది. ఎంపీ అభ్యర్థులపై మరో రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం కన్పిస్తోంది.

అసంతృప్తులతో రాజకీయ వేడి

పార్టీలవారీగా అభ్యర్థుల ఎంపిక పూర్తవ్వడంతో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. అసంతృప్తులు ఎక్కడా రాజీపడని పరిస్థితి నెలకొంది. ఉండి మాజీ ఎంఎల్ఎ శివరామరాజు టిడిపి అధిష్టానంపై ధిక్కార స్వరం వినిపిస్తూనే ఉన్నారు. ఈ ఎన్నికల్లో కచ్చితంగా పోటీ చేస్తానంటూ చెప్పిన పరిస్థితి ఉంది. ఒకవేళ వైసిపి టిక్కెట్ ఇవ్వకపోయినా ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారా అనే అనుమానాలు నెలకొన్నాయి. ఏలూరులో జనసేన టిక్కెట్ ఆశించిన రెడ్డి అప్పలనాయుడు ఇంకా అలక వీడలేదు. ఇండిపెండెంట్‌గా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. చింతలపూడిలో వైసిపి ఎంఎల్ఎ ఎలిజాకు టిక్కెట్ రాకపోవడంతో తీవ్ర అసంతృప్తితో విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఉంగుటూరు, తాడేపల్లిగూడెం, తణుకులో గొడవలు సద్దుమణిగినట్లు కనిపిస్తూనే పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పలేమని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. తాడేపల్లిగూడెం, ఉండిలో వైసిపి అభ్యర్థులను మారిస్తే టిక్కెట్ ప్రకటించిన నాయకులు తిరుగుబాటు చేసే అవకాశం ఉంది. ఇప్పటి నుంచే గెలుపోటములపై ఎవరి అంచనాలు వారు వేస్తున్నారు. పోలవరంలోనూ చిర్రి బాలరాజును కాకుండా జనసేన వేరే అభ్యర్థిని ప్రకటిస్తే ధిక్కార స్వరం వినిపించే పరిస్థితి కనిపిస్తోంది.

సిఎఎతో టిడిపి కూటమికి ముస్లిములు దూరం

వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఎఎ) కేంద్రం అమల్లోకి తేవడం టిడిపి కూటమికి ఎదురు దెబ్బగా చెప్పొచ్చు. ముస్లిములు ఈ చట్టంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో ముస్లిం ఓటర్లు టిడిపి కూటమికి వ్యతిరేకంగా వేసే నిలిచే పరిస్థితి కనిపిస్తోంది. ఏలూరు వంటి నియోజకవర్గంలో ఈ ఓటర్లు కొంత ప్రభావం చూపే అవకాశం ఉంది. మిగిలిన నియోజకవర్గాల్లో ముస్లిం ఓటర్లు తక్కువగా ఉన్నప్పటికీ కూటమికి వ్యతిరేకంగా ఓటు వేసే అవకాశం ఉంది.

ఎన్నికల పనుల్లో వాలంటీర్లు

వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని ఎన్నికల కమిషన్ ఆదేశించినప్పటికీ జిల్లాలో ఎక్కడా అమలు కావడం లేదు. అధికార పార్టీ అభ్యర్థులకు అండగా తాయిలాల పంపిణీ నుంచి అన్ని పనులు వారే చేస్తున్నారు. బూత్ ఏజెంట్లుగా సైతం వాలంటీర్లు ఉండేలా వైసిపి నాయకులు ప్రణాళిక రచిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత పరిస్థితి ఏవిధంగా ఉంటుందో వేచిచూడాలి.

ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధం

- జిల్లా వ్యాప్తంగా 1461 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- 10,500 మంది ఉద్యోగుల నియామకం
- కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములు సైతం ఏర్పాటు
- నేడే ఎన్నికల షెడ్యూల్ విడుదల

ప్రజాశక్తి - భీమవరం

సార్వత్రిక ఎన్నికలకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధమైంది. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసింది. జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములు, కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటుతోపాటు ఉద్యోగులు, సిబ్బంది సాయుధ బలగాల నియామకాలు పూర్తిచేశారు. కలెక్టర్ సుమిత్ కుమార్ ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు చేసి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తూ ప్రశాంతత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. గత కలెక్టర్ పి.ప్రశాంతి ఓటర్ల జాబితాపై కసరత్తు చేసి తుది ఓటర్ జాబితాను ప్రకటించారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో 16 లక్షల 70 వేల మంది ఓటర్లు ఉన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలకు జిల్లాలో 1,461 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు వివిధ శాఖలకు చెందిన 140 సెక్టార్ అధికారులతో పాటు మొత్తం పది వేల 500 మంది ఉద్యోగుల నియామకాలు పూర్తి చేశారు. వీరికి అవసరమైన శిక్షణ ఇచ్చారు. నియోజవర్గానికి 15 ఇవిఎంల చొప్పన సంబంధిత అధికారులకు అందజేశారు. ఒక సెక్టార్ అధికారికి 10 నుంచి 12 పోలింగ్ కేంద్రాల విధులను అప్పగించారు. సుమారు 500 మంది సాయుధ బలగాలు జిల్లాకు చేరుకున్నారు. ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల, విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీలో స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సారి ఏడు అసెంబ్లీలకు సంబంధించి గందరగోళం ఏర్పడకుండా ఈ రెండు విద్యా సంస్థల్లోనూ కౌంటింగ్‌కు ఏర్పాట్లు చేశారు. విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీలో నాలుగు అసెంబ్లీలకు సంబంధించి ఇవిఎంలను భద్రపరిచి కౌంటింగ్ చేసే విధంగా ఏర్పాటు చేస్తున్నారు. ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో మూడు ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో కౌంటింగ్ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఈ విద్యా సంస్థల్లోకి కేటాయించిన అసెంబ్లీలో ఇవిఎంలను భద్రపర్చేందుకు ఏర్పాట్లు చేశారు.

నేడు ఎన్నికల షెడ్యూల్ విడుదల..

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి శనివారం మధ్యాహ్నం నుంచి ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో షెడ్యూల్ విడుదలవ్వంగానే ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది. కోడ్ అమల్లోకి వచ్చిన 24 గంటల్లోపు ప్రభుత్వ ఆస్తులు, 48 గంటల్లోపు ప్రయివేటు ఆస్తులపై ఉన్న వివిధ రాజకీయ పార్టీల ప్రచార సామగ్రిని తొలగించనున్నారు. రూ.50 వేలకు మించి నగదు, రూ.10 వేలకు మించి వస్తువులను ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తే సీజ్ చేయనున్నారు. అలాగే రూ.10 లక్షలకు మించి నగదు దొరికితే సీజ్ చేసేందుకు చర్యలు చేపట్టారు. అలాగే పార్లమెంట్ అభ్యర్థికి రూ.95 లక్షలు, అసెంబ్లీ అభ్యర్థికి రూ.40 లక్షలు చొప్పున ఖర్చు చేసేందుకు ఎన్నికల సంఘం నిర్ణయించింది. అభ్యర్థులు ఈ మొత్తానికి మించి ఎక్కువ ఖర్చు చేస్తే ఎన్నికల బరిలో నుంచి తొలగించే అధికారం ఎన్నిక సంఘానికి కల్పించడం జరిగింది.

రాజకీయ పార్టీలలో టెన్షన్ వాతావరణం

ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో రాజకీయ పార్టీల్లో టెన్షన్ వాతావరణ నెలకొంది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో వైసిపి తన అభ్యర్థులను దాదాపు ఖరారు చేసింది. అలాగే టిడిపి 8 మందిని, జనసేన 4 నలుగురు అభ్యర్థులను ప్రకటించాయి. మరో రెండు అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాలకు ఉమ్మడి అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు ఆశావహుల్లో గుబులు పట్టుకుంది. మిగిలిన స్థానాలు ఎవరికి వరిస్తాయోనని టెన్షన్ పడుతున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటికే అభ్యర్థుల గెలుపోటములపై పందాల జాతర ప్రారంభమైంది.

17న గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష

- జిల్లాలో 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు
- పరీక్ష రాయనున్న 4,209 మంది అభ్యర్థులు
- ఎపిపిఎస్ సెక్షన్ అధికారులు నవజ్యోతి ,విజయనిర్మల

ప్రజాశక్తి - భీమవరం

ఈ నెల 17న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనున్నట్లు, దీనికి అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసినట్లు ఎపిపిఎస్ సెక్షన్ అధికారులు పి.నవజ్యోతి, బి.విజయనిర్మలా అన్నారు. పరీక్షా కేంద్రానికి హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పరీక్ష నిర్వహించాలని ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షపై, పరీక్ష కేంద్రాల లైజనింగ్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులతో రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్షన్ అధికారులు పి.నవజ్యోతి, బి.విజయనిర్మల సంయుక్తంగా శుక్రవారం సమీక్షించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేసి క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 7 పరీక్షా కేంద్రాల్లో 4,209 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఒక్కో కేంద్రానికి లైజనింగ్ అధికారులను, చీఫ్ సూపరింటెండెంట్లను నియమించినట్లు తెలిపారు. ఈ పరీక్ష రెండు సెషన్లలో ఉదయం, మధ్యాహ్నం జరుగుతుందని తెలిపారు. ఏడుగురు రూటు ఆఫీసర్లు, ఏడుగురు లైజనింగ్ అధికారులను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి జి.గణపతిరావు, జిల్లా నీటి పారుదల అధికారి కె.గంగాధరరావు, జిల్లా గృహనిర్మాణ శాఖ ఇఇ బి.వెంకటరమణ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కె.మురళీకృష్ణ, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి కెవిఎస్.శ్రీనివాసరావు, జిల్లా ఫిషరీష్ అధికారి ఆర్.ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపిపిఎస్ సెక్షన్ అధికారి నవజ్యోతి

మసీదు వద్ద సిఎఎ మాకొద్దంటూ ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ప్రదర్శిస్తున్న ముస్లిములు

నేడు సిఎఎను నిరసిస్తూ ప్రత్యేక సభ

ప్రజాశక్తి - ఆకివీడు

బిజెపి ప్రభు త్వం పౌరసత్వ సవరణ చట్టం పేరుతో మైనార్టీలపై జరుపుతున్న దాడిని నిరసిస్తూ ఈ నెల 16వ తేదీన శనివారం స్థానిక మసీదుల వద్ద సమావేశాలు, షాదీఖానా వద్ద ప్రత్యేక సభ నిర్వహిస్తున్నట్లు సిపిఎం పట్టణ కార్యదర్శి కేతవీటి నాయుడు చెప్పారు. ఈ సభకు హాజరు కావాలని సిపిఎం కార్యకర్తలు శుక్రవారం పట్టణంలోని పలు మసీదుల వద్ద ప్రచారం నిర్వహించి సిఎఎ వ్యతిరేక కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.తవిటినాయుడు మాట్లాడుతూ బిజెపి రాజకీయ ప్రయోజనం కోసం రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మతవిద్వేషాలపై జాతిని నిర్మించే పనిలో ఉందని విమర్శించారు. దేశ సమైక్యతకు భంగం కలిగించేలా, ముస్లిం మైనార్టీలను వేధించడమే లక్ష్యంగా పౌరసత్వ సవరణ చట్టాన్ని ఎన్నికలకు ముందు తీసుకొచ్చిందని తెలిపారు. 2019లో ప్రజా వ్యతిరేకతకు తగ్గిన మోడీ ప్రభుత్వం మరలా ఎన్నికలకు ముందు సిఎఎ నాటకాన్ని ప్రారంభించిందని విమర్శించారు. ప్రజలు మోడీ ప్రభుత్వ నియంత చట్టాలను తుంగలోతొక్కాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంకి అప్పారావు, బివి.వర్మ, జి.ధనుష్, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు సహకరించాలి

జాయింట్ కలెక్టర్ ప్రవీణ్ ఆదిత్య

ప్రజాశక్తి - ఉండి

ఎన్నికల షెడ్యూల్ జారీ కాగానే కోడ్ అమల్లోకి వస్తుందని, దీని అమలుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా జాయింటు కలెక్టరు సివి.ప్రవీణ్ ఆదిత్య అన్నారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జెసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వచ్చిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వస్తుందని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలన్నారు. ఫ్లెక్సీలు, కట్ అవుట్లు, వాల్ పోస్టర్లు, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగు వేయడం జరుగుతుందన్నారు. భీమవరం, తాడేపల్లిగూడెం, ఉండి నియోజకవర్గాలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటరు, స్ట్రాంగు రూమ్స్, కౌంటింగ్ సెంటర్లను భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కాలేజీ వద్ద, ఆచంట, పాలకొల్లు, నరసాపురం, తణుకు నియోజకవర్గాలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను విష్ణు కాలేజీ వద్ద ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించినట్లు తెలిపారు. ఈ విషయంపై సలహాలు, సూచనలు ఇవ్వొచ్చని ప్రజా ప్రతినిధులను కోరారు. పిల్లలను ఎన్నికల ప్రచారం, ర్యాలీలు, పోస్టర్లు, కరపత్రాల పంపిణీ తదితర కార్యక్రమాల్లో వినియోగించకూడదన్నారు. ర్యాలీలు, సభలు, సమావేశాలు, వాహనాలు, మైకులు, ప్రచారానికి సంబంధించిన తదితర వాటిని ఆఫ్‌లైన్‌లో గాని, ఆన్‌లైన్‌లో గాని దరఖాస్తు చేసుకోవాలని, ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ఆన్‌లైన్ ద్వారా అనుమతులు పంపుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ శాఖ అధికారి ఆర్.విక్టర్, ఎంపిడిఒలు ఎస్.రవీంద్ర(ఉండి), ఎంవి.భాస్కరరావు (కాళ్ల), వి.శ్రీనివాసరాజు (పాలకోడేరు) పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులతో సమావేశమైన జాయింట్ కలెక్టర్

అక్రమ బదిలీలను వ్యతిరేకిస్తూ యుటిఎఫ్ నిరసన

ప్రజాశక్తి - భీమవరం

బదిలీల్లో ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడుస్తూ 1200 మంది ఉపాధ్యాయులను అక్రమంగా బదిలీ చేయడానికి వ్యతిరేకంగా భీమవరంలో యుటిఎఫ్ శుక్రవారం సాయంత్రం నిరసన తెలిపింది. ఈ మేరకు యుటిఎఫ్ జిల్లా కార్యాలయం నుంచి ప్రకాశంచౌక్, అంబేద్కర్ విగ్రహం వరకూ నిరసన ప్రదర్శన చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి, జిల్లా అధ్యక్షుడు పిఎస్.విజయ రామరాజు, జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు జి.రామకృష్ణంరాజు, కె.రామకృష్ణప్రసాద్, డి.ఏసుబాబు, నాయకులు కె.త్రిమూర్తులు, పివి.రమణరాజు, బి.నాగబాబు, కె.శామ్యూల్ రాజు పాల్గొన్నారు.

పాలకొల్లు : ఎపి ప్రభుత్వం శుక్రవారం ప్రభుత్వ ఉపాధ్యాయులు సుమారు 1200 మందిని కౌన్సిలింగ్ విధానానికి వ్యతిరేకంగా బదిలీలు చేయడాన్ని నిరసిస్తూ స్థానిక గాంధీ బొమ్మల సెంటర్లో యుటిఎఫ్ ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం, యలమంచిలి మండల ప్రధాన కార్యదర్శి పి.రామ్మూర్తినాయుడు, పాలకొల్లు పట్టణ ప్రధాన కార్యదర్శి కె.త్రినాథ్, అధ్యక్షులు ఎస్.రాంజీకుమార్, పాలకొల్లు మండల ప్రధాన కార్యదర్శి ప్రకాష్, రాష్ట్ర కౌన్సిలర్ జెవి.రామాంజనేయులు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భీమవరంలో నిరసన తెలియజేస్తున్న యుటిఎఫ్ నేతలు

పిఠాపురం నుంచి పవన్ పోటీకి మద్దతు : జోగయ్య

ప్రజాశక్తి - పాలకొల్లు

ఇటీవల జనసేన సీట్లను 21కి కుదించడంతో, జనసైన్యం మనస్తాపానికి గురైన విషయాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా కొందరు తనను తీవ్రంగా విమర్శించారని కాపుసేన వ్యవస్థాపకులు చేగొండి హరిరామ జోగయ్య చెప్పారు. తాను పవన్‌కళ్యాణ్ ఎప్పటికైనా సిఎం కావాలని కోరుకునే వ్యక్తినని దీనికనుగుణంగా పని చేస్తానని జోగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనసైన్యం ఆవేశాన్ని చల్లార్చడానికి ఇటీవల కాపుసేన కమిటీలను రద్దు చేశానని, త్వరలో వీటిని పునరుద్ధరిస్తానని చెప్పారు. పవన్‌కళ్యాణ్‌ను కాకినాడ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయించాలని కొందరు కుట్రపన్నినా ఆయన పిఠాపురం నుంచి పోటీ చేయాలనే నిర్ణయానికి తన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. తన కుమారుడు చేగొండి సూర్యప్రకాష్ జనసేనకు రాజీనామా చేసి వైసిపిలో చేరడం ఆయన వ్యక్తిగత విషయమని, తనకు ఏ విధమైన సంబంధమూ లేదని మరోసారి స్పష్టం చేశారు. జనసేన విజయానికి జన సైన్యం కషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల షెడ్యూల్ వచ్చేసరికి సిద్ధంగా ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

ఎన్నికల షెడ్యూల్ వచ్చేసరికి ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వైలెన్స్, విఎస్‌టి టీమ్స్ సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ తెలిపారు. జిల్లాకు వచ్చే ఎన్నికల పరిశీలకులకు, వివిధ రకాల టీమ్స్‌కు వాహనాలు సిద్ధంగా ఉంచాలన్నారు. రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్స్ వద్ద బారికేడ్లు, వివిధ రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించామని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్, ఎస్ఎస్‌టి పని చేయాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనం సరిహద్దు చెక్‌పోస్టులకు ఏర్పాటు, సరిహద్దు చెక్ పోస్టులతో సహా అన్ని, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీమ్స్ వీడియో కవరేజ్ చేయాలని ఆదేశించారు.

ఎన్నికల్లో సమర్థవంతంగా పనిచేయాలి

పిఒలు, ఎపిఒలు ఎన్నికల్లో సమర్థవంతంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో రానున్న ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా తరగతుల కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సెక్టారు అధికారులు, పిఒలు, ఎపిఒలు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో పిఒ, ఎపిఒలకు ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న ట్రెయినింగ్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ట్రెయినింగ్ పొందుతున్న అధికారులకు పిఒ మాన్యువల్ ప్రకారం వారి విధుల ప్రాధాన్యతలు, సంబంధిత నిర్ణీత ప్రొఫార్మాలను వివరించారు. ఆయన వెంట ఆర్‌డిఒ కె.చెన్నయ్య, ఆర్ఒ బి.మురళీకృష్ణ, ఎఆర్ఒ, ఎంపిడిఒలు, ఎంఇఒలు ఉన్నారు.

తణుకు: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెక్టార్ అధికారులు, పిఒలు, ఎపిఒలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరగడంలో సెక్టార్ అధికారులు, పిఒలు, ఎపిఒల పాత్ర కీలకమన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి ఇవిఎంలపై అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ బివి.రమణ, తహశీల్దార్ బిఎం.ముఖేశ్వరరావు, ఎంపిడిఒ బివి.రమణ పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

సిపిఎం ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి - భీమవరం

పట్టణంలో 12వ వార్డు వైఎస్ఆర్ కాలనీలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు, పట్టణ నాయకులు ఎం.వైకుంఠరావు డిమాండ్ చేశారు. స్థానిక వార్డులో సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజులుగా నీళ్లు రావడం లేదని అనేకసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. తాగునీటిని సరఫరా చేయాల్సిన అధికారులు పొంతన లేని సమాధానం చెప్పడం సిగ్గుచేటన్నారు. సమస్యను పరిష్కరించాలని కమిషనర్ చెప్పినా ఫలితం లేదన్నారు. వేలకు వేలు నీటి, ఆస్తి పన్ను కట్టించుకున్న అధికారులు తాగునీరు సక్రమంగా ఇవ్వడంలో బాధ్యత లేదా అని ప్రశ్నించారు. గ్రంధి శ్రీనివాస్ ఈ విషయంపై వెంటనే స్పందించి శివారు ప్రాంతాలకు తాగునీరందించే విధంగా అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తాగునీటిని సక్రమంగా సరఫరా చేయాలని, లేనిపక్షంలో ప్రజలను సమీకరించి మున్సిపల్, కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి.త్రిమూర్తులు, భద్రమ్మ, అరుణ, మంగ, ఆదిలక్ష్మి, కె.నాగలక్ష్మి, వై.నాగమణి పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న కాలనీ వాసులు, నేతలు

ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి - ఉండి

నియోజకవర్గస్థాయి పిఒలు, ఎపిఒలు, అధికారుల పాత్ర ఎంతో బాధ్యతాయుతమైందని జాయింట్ కలెక్టర్ సివి.ప్రవీణ్ఆదిత్య అన్నారు. రానున్న ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రిసైడింగు, సహాయ ప్రిసైడింగు అధికారులకు రెండు రోజుల శిక్షణా తరగతుల కార్యక్రమం ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ పిఒలు, ఎపిఒలు ఎన్నికల నిర్వహణకు సంబంధించి వారి విధులు, బాధ్యతలను వివరించారు. ఇవియం, వివిప్యాట్ పనితీరు గురించి వివరించారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి అవసరమైన అన్ని విధానాలను క్షుణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ అధికారులు, అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్లు, పిఒలు, ఎపిఒలు పాల్గొన్నారు.

నరసాపురం : నరసాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్‌డిఒ అంబరీష్ అధ్యక్షతన మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు పరిచేందుకు ఏర్పాటుచేసిన టీమ్(పంచాయతీ కార్యదర్శి, విఆర్ఒ, మహిళా పోలీస్)లకు శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రమణరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు పాల్గొని ఎన్నికల నియమావళిలోని వివిధ అంశాలను వివరించారు.

ఆచంట : సార్వత్రిక ఎన్నికలకు నియమితులైన అధికారులు, సిబ్బంది నిష్పాక్షపాతంగా విధులు నిర్వహించాలని ఆచంట నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి.స్వామినాయుడు అన్నారు. స్థానిక ఎంవిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ సిబ్బందికి శుక్రవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం జారీ చేసిన ప్రవర్తన నియమావళిపై అధికారులు, సిబ్బంది తొలుత అవగాహన పొందాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.తహశీల్దార్ ఐపి.శెట్టి, ఎంపిడిఒ నరసింహప్రసాద్, ఇఒపిఆర్‌డి మూర్తిబాబు పర్యవేక్షించారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించండి

ప్రజాశక్తి - ఆకివీడు

ఎన్నికల షెడ్యూలు విడుదలయ్యాక ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని మండల స్థాయి ఎన్నికల అధికారులు తహశీల్దార్ జువ్వాతి వెంకటేశ్వరి, ఎంపిడిఒ యద్దనపూడి రామకృష్ణ తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయంలో పలు రాజకీయ పార్టీల నాయకులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక రాజకీయ ప్రకటనల ఫ్లెక్సీలను తొలగించాలన్నారు. రాజకీయ ప్రకటనల బోర్డులు, ఇతర ఫ్లెక్సీలను కార్యాలయాలో ఉన్న వాటిని 24 గంటల్లోగా, బహిరంగ ప్రదేశంలో ఉన్నవాటిని 48 గంటల్లో తొలగించాలన్నారు. పోలీసులు పది సమస్యాత్మక గ్రామాలను గుర్తించారని, త్వరలో వాటిని తెలియజేస్తామని వారు చెప్పారు. ఎన్నికల ఏ విధమైన సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు తమకు సహకరించాలని కోరారు.

ప్రతిపక్షాల వినతిపత్రం

వాలంటీర్లు ఎన్నికల విధులకు హాజరవ్వకుండా వారికి తెలియజేయాలని ప్రతిపక్ష రాజకీయ పార్టీల కూటమి అధికారులను కోరింది. టిడిపి, జనసేన, బిజెపి నాయకులు అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సమావేశంలో వైసిపి, బిజెపి, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్ష

ప్రజాశక్తి - నరసాపురం

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర కెమిస్ట్రీ-2, కామర్స్-2 పరీక్షలు శుక్రవారం జరిగాయి. నరసాపురంలో ఆదిత్య, శ్రీ వైఎన్ డైమండ్ జూబ్లీ, శ్రీ సూర్య, ఉమెన్స్, గౌతమి, భాస్కరా కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. మాస్ కాపీయింగ్‌కి ఆస్కారం లేకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. బిజిబిఎస్ ఉమెన్స్ కళాశాలలో 241 విద్యార్థులకు 228 మంది హాజరవ్వగా 13 మంది గైర్హాజరయ్యారు.

శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఇంటర్నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ పరీక్షల్లో చిన్న తాడేపల్లి శ్రీ చైతన్య సిబిఎస్ఇ క్యాంపస్ విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రధానోపాధ్యాయులు దాసరి ప్రసాద్ తెలిపారు. 250 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 212 మంది (85 శాతం) విద్యార్థులు బహుమతులు సాధించారన్నారు. నాలుగో తరగతి విద్యార్థిని మోవిక శ్రీదుర్గ మొదటి బహుమతిగా లెనోవా ట్యాబ్, మూడో తరగతి విద్యార్థి నితిన్ రెండో బహుమతి స్మార్ట్ వాచ్, మూడో బహుమతిగా నలుగురు విద్యార్థులకు గ్లేజ్ వాచెస్, 48 మందికి ప్రత్యేక బహుమ తులతో పాటు బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు గెలుచుకున్నారని, 62 మంది విద్యార్థులు బంగారు పతకాలు, 96 మంది విద్యార్థులు ప్రశంసాపత్రాలు అందుకు న్నారన్నారు.

మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి : ఎంఎల్ఎ మంతెన

ప్రజాశక్తి - కాళ్ల

ఎన్నికల ప్రచారంలో మంతెన రామరాజు

రానున్న ఎన్నికల్లో తనను మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు కలవపూడి గ్రామ ప్రజలను కోరారు. మండలంలోని కలవపూడిలో రెండో రోజు ఇంటింటికి తెలుగుదేశం, ఇంటింటికి మన రాంబాబు, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. టిడిపి అభ్యర్థి మంతెన రామరాజు, జనసేన ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జుత్తిగ నాగరాజు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి బాబు అక్రమ అరెస్టును వివరిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాజమండ్రిలో జరిగిన మహానాడులో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కలవపూడిలో ప్రతి ఇంటికీ వెళ్లి ఉమ్మడి మేనిఫెస్టో అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు జివి.నాగేశ్వరరావు, జనసేన పార్టీ మండలాధ్యక్షులు ఎరుబండి రామాంజనేయులు, కలవపూడి గ్రామ సర్పంచి గేదల జాన్, మాజీ సర్పంచి మంతెన ఆంజనేయరాజు, అడ్డాల శివరామరాజు, జనసేన నాయకురాలు గవర లక్ష్మి, ఎంపిటిసి సభ్యులు తిరుమల శెట్టి లీలావతి, కొట్టు ఇందిరా పాల్గొన్నారు.

గణపవరంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - గణపవరం

స్థానిక దళిత పేట వద్ద ఎంపిపి దండు వెంకటరామరాజు కాకర్ల శ్రీను సహకారంతో పునఃనిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎంఎల్ఎ పుప్పాల వాసుబాబు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం విలువలు కాపాడడం అందరి కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మూరా అలంకారం భాస్కరరావు, ఉప సర్పంచి దండు రాము, సూర్యబలిజ రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ శెట్టి అనంతలక్ష్మి, వైస్ ఎంపిపి సలాది రత్నదుర్గకుమారి, పంచాయతీ కార్యదర్శి డిఎస్ఆర్.ప్రసాద్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం చూసి ఓటేయండి : గ్రంధి

ప్రజాశక్తి - వీరవాసరం

వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం గమనించి వచ్చే ఎన్నికల్లో ఓటేయాలని భీమవరం ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వడ్డిగూడెం, వీరవాసరం, బిజిపాలెంలో పలు అబివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. వీరవాసరం నుంచి వడ్డిగూడెం వరకు రూ.80 లక్షలతో చేపట్టబోయే బిటి రోడ్డు, వడ్డిగూడెం, బలుసులగొయ్యిపాలెంలో రూ.86.60 లక్షలతో నిర్మించిన సచివాలయం భవనాలను వీరవాసరంలో ఏలూరు ఎంపీ నిధులు రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం వడ్డిగూడెంలో కొందరికి ఇంటి పట్టాలను అందించారు.

'వచ్చే ఎన్నికల్లో కూటమిదే విజయం'

ప్రజాశక్తి - భీమవరం

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అధికారం చేపట్టనుందని టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వైసిపి అధినేత జగన్ గద్దె దిగేరోజు దగ్గరలో ఉందన్నారు. జగన్ అక్రమచ దుర్మార్గ, అవినీతి పాలనకు ప్రజలు స్వస్తి చెప్పనున్నారన్నారు. .

'నియోజకవర్గ అభివృద్ధికి నిమ్మల కృషి'

పాలకొల్లు రూరల్ : నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన సతీమణి సూర్యకుమారి కోరారు. మన పాలకొల్లు మన రామానాయుడు ఇంటింటి పాదయాత్రలో భాగంగా మండలంలోని చందపర్రు, పంది గుంట, పూలపల్లి గాంధీ నగర్ ప్రాంతాల్లో శుక్రవారం ఆమె మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కల్లబొల్లి మాటలు చెప్పే నాయకులను నమ్మొద్దన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాపాక విజయరత్నం

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

పోలీసుల కవాతు

ప్రజాశక్తి - గణపవరం

రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి వీలుగా మండలంలోని సమస్యాత్మక గ్రామాలుగా ఉన్న గణపవరం, సరిపల్లి, అర్ధవరం, పిప్పర, మొయ్యేరు గ్రామాల్లో శుక్రవారం నిడమర్రు సిఐ ఎంవి.సుభాష్, గణపవరం ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సుభాష్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరగడానికి వీలుగా కవాతు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గణపవరం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మెప్మా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - భీమవరం

పట్టణంలోని మెప్మా ఆధ్వర్యంలో నిరాశ్రయుల వసతి గృహం (నైట్ షెల్టర్)లో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. నిరాశ్రయులకు బిపి, షుగర్, దీర్ఘకాలిక వ్యాధులకు పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు అందించారు. ఈ కార్యక్రమన్ని మున్సిపల్ కమిషనర్ శ్యామల పరిశీలించారు.

18న ఆచంటలో...

ఆచంట : ఈ నెల 18వ తేదీ సోమవారం స్థానిక కమ్మ సంఘం కళ్యాణ మండపంలో కిమ్స్ మెడ్ యునైటెడ్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైసిపి రాష్ట్ర యువజన కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షులు వైట్ల కిషోర్‌కుమార్ తెలిపారు.

22 నుంచి సిఐటియు తరగతులు

ప్రజాశక్తి - తణుకు రూరల్

పోరాటాల రథసారథి సిఐటియు రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతులు విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ కోరారు. శుక్రవారం నిర్వహించిన సిఐటియు పట్టణ కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 22, 23, 24 తేదీల్లో తణుకు పట్టణంలో శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - ఆకివీడు

మరికొన్ని గంటల్లో ఎన్నికల షెడ్యూలు వెలువడుతుండటంతో అధికార పార్టీ నాయకులు ప్రారంభోత్సవాల పరుగులు ప్రారంభించారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన గ్రీన్ వెహికల్స్‌ను వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు శుక్రవారం ప్రారంభించారు. ఇది ఇక్కడికి చేరి సుమారు పది రోజులు దాటింది. ఎన్నికల షెడ్యూల్ వెలివడుతుండడంతో శుక్రవారం మరిన్ని ప్రారంభోత్సవాలు చేశారు. షాహిఖానాలో రూ.9 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. సిద్ధాపురం రైల్వే గేట్ రోడ్డులో నిర్మించిచి సీసీ రోడ్డును ప్రారంభించారు. రెండు కుటుంబాలకు వైఎస్ఆర్ బీమా అందించారు.

ఐక్యతతోనే రాజ్యాంగ హక్కుల సాధన

ప్రజాశక్తి - భీమవరం

రాజ్యాంగం కల్పించిన హక్కులను దళితతరం దరూ ఐక్యతతో సాధించుకోవాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గుండె నగేష్‌బాబు అన్నారు. మండలంలోని యనమదుర్రులో మాల మహానాడు భీమవరం మండల ప్రధాన కార్యదర్శి ఉన్నమట్ల సామ్యూల్‌రాజు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

లబ్ధి పొందితేనే బలపరచండి : పివిఎల్

ప్రజాశక్తి - ఉండి

మహిళలందరూ తమ కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లబ్ధి చేకూరితేనే తమను బలపరచాలని డిసిసిబి ఛైర్మన్, ఉండి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎల్.నరసింహరాజు అన్నారు. ఉండి సర్పంచి కమతం సౌజన్య బెనర్జీ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన రిజిస్ట్రేషన్ పత్రాల పపిణీ కార్యక్రమంలో పివిఎల్ పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. అనంతరం సుమారు 800 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందించారు.

'జగన్ పాలనలో రాష్ట్రం అగమ్యగోచరం'

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

జగన్మోహన్‌రెడ్డి రాక్షస పాలనలో రాష్ట్రం అగమ్యగోచరంగా మారిందని, ప్రజల ఆకాంక్షలు తీర్చేందుకు ఉమ్మడిగా పని చేద్దామని జనసేన అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెంలోని బొలిశెట్టి నివాసం వద్ద నందమూరుకు చెందిన టిడిపి నాయకులు బొలిశెట్టి శ్రీనివాసును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బొలిశెట్టి శ్రీనివాస్‌కు దుశ్శాలువ కప్పి, పుష్పగుచ్ఛం అందించారు.

టిడిపి నేతలను కలిసిన బొలిశెట్టి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

జనసేన తాడేపల్లిగూడెం అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జిని, టిడిపి ముఖ్య నాయకులను బాబ్జి నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్‌కు వలవల బాబ్జి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్, గొర్రెల శ్రీధర్ మర్యాదపూర్వకంగా ఆహ్వానించి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

ఉజ్వల భవితకు 'పది' ఫలితాలే కీలకం

18 నుంచి పరీక్షలు
ఏర్పాట్లు పూర్తి : ఎంఇఒ ఉషారాణి

ప్రజాశక్తి - ఆచంట

ఉజ్వల భవితకు, ఉన్నత చదువులకు పదో తరగతి ఫలితాలే కీలకం. పదో తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో అస్త్రాలు సంధించాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ నెల 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగే పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో మండలంలో 528 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఎంఇఒ ఎ.ఉషారాణి తెలిపారు. పదో తరగతి పరీక్షలకు మండలంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆమె తెలిపారు. మండలంలో ఆచంట, కొడమంచిలి, ఆచంట వేమవరం, వల్లూరు ఎంపిపాలెం ఉన్నత పాఠశాలల్లో పరీక్షలు జరుగుతాయన్నారు.

ప్రయాణమే పెద్ద పరీక్ష

పరీక్షా కేంద్రాలు దూరంగా ఏర్పాటు చేయడంతో చేరుకునేందుకు విద్యార్థులకు పెద్ద పరీక్షగా మారనుంది. మండలంలోని కరుగోరుమిల్లి, పెనుమంచిలి, కోడేరు ఉన్నత పాఠశాలల విద్యార్థులు మూడు కిలోమీటర్ల దూరం ప్రయాణించి కొడమంచిలి కేంద్రానికి వెళ్లి పరీక్షలు రాస్తుంటారు. ఈ ప్రాంతాల్లో బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు సైకిల్, ఆటోలపై ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది.

అన్ని చర్యలు తీసుకున్నాం : ఎంఇఒ ఉషారాణి

పదో తరగతి పరీక్షలకు అన్ని చర్యలు తీసుకున్నాం. పరీక్షా కేంద్రాలకు కల్పించే మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశాం. మండలంలో కొడమంచిలి, వల్లూరు, పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. పరీక్షా కేంద్రాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. వైద్య సదుపాయాలు అందించేందుకు చర్యలు తీసుకున్నాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరీక్షలు పక్కా ప్రణాళికతో జరిగేలా ఏర్పాటు చేశాం.

దేశ నిర్మాణంలో యువతరానిదే కీలకపాత్ర

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

దేశ నిర్మాణంలో యువతరానిదే కీలక పాత్ర అని, విద్యార్థులు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఆవిష్కరణల రూపకల్పనకు పాటు పడాలని ఎపి నిట్ రీసెర్చ్, కన్సల్టెన్సీ డీన్ డాక్టర్ జిఆర్‌కె.శాస్త్రి సూచించారు. నిట్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ డాక్టర్ బిఎస్.మూర్తి ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్‌శంకర్‌రెడ్డి పర్యవేక్షణలో సంస్థలోని ఇన్‌స్టిట్యూట్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సహకారంతో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఐడియా థాన్-2024 కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న వైజ్ఞానిక ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమా లు ఎంతగానో దోహదపడతాయన్నారు. 40 మంది విద్యార్థులు తమ ప్రాజెక్టులను పవర్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - భీమవరం

వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా వినియోగదారుల పరిరక్షణ రక్షణ సమితి నాయకులు మేళం దుర్గాప్రసాద్ అన్నారు. వస్తువుల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణాలకు సంబంధించిన సమాచారాన్ని అందించడమే వినియోగ దారుల హక్కు అని అన్నారు. స్థానిక పిఎస్ఎం బాలికోన్నత పాఠశాలలో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్రపంచ వినియో గదారుల హక్కు దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రస _తం 500పైగా సంఘాలు ఉన్నాయని, వినియోగ దారుల్లో చైతన్యం, వారి సంరక్షణ, సంక్షేమం, సేవాలోపాలు, వినియోగదారుల విద్య తదితర అంశాల్లో ఈ సంఘాలు, సంస్థలు పని చేస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జిడిగుండ సునీత, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి, ఎస్‌కె.చాన్‌బాషా, రాధాకృష్ణ పాల్గొన్నారు.

ప్రతి వినియోగదారుడు నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేసుకునేలా అవగాహన పెంచుకోవాలని డిఎస్ఒ ఎన్.సరోజ అన్నారు. స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్ఒ మాట్లాడుతూ వినియోగదారుల హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి ఆర్.వెంకటరమణ, అసిస్టెంట్ కంట్రోలర్, తూనికలు, కొలతల శాఖాధికారి నాగ రాజారావు, అసిస్టెంట్ మేనేజర్ పౌర సరఫరాల సంస్థ మహమ్మద్ ఇబ్రహీం, స్వచ్ఛంద సేవకులు పివిఎస్ గోపాలకృష్ణంరాజు, మేళం దుర్గాప్రసాద్, వి.కరుణాకర్, జిఎస్ఆర్.శంకర్, చెరుకువాడ రంగసాయి పాల్గొన్నారు.

గణపవరం: వినియోగదారులు వస్తువుల నాణ్యత, విలువ తెలుసుకోవాలని గణపవరం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి అన్నారు. స్థానిక డిగ్రీ కాలేజీలో ప్రపంచ వినియోగదారుల హక్కులదినోత్సవం సందర్భంగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో అవగాహనా ర్యాలీ నిర్వహించారు.

రిజర్వ్‌డ్ స్థలంలో ప్లాట్లు కేటాయించొద్దు

ఎంఎల్ఎను కోరిన బ్రాహ్మణచెరువు కాలనీవాసులు

ప్రజాశక్తి - ఆచంట

సర్వే రాళ్లు మోస్తున్న మహిళ

పెనుమంట్ర శివారు బ్రాహ్మణచెరువు కాలనీలో ఆచంట ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు, కాలనీవాసులకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. పదేళ్ల క్రితం బ్రాహ్మణ చెరువులో పేదలకు స్థలాలు కేటాయించారు. వైసిపి అధికారం లోకొచ్చిన తర్వాత కొందరి పెద్దల కన్ను ఈ కాలనీలో రిజర్వ్‌డ్ స్థలంపై పడింది. ఆ రిజర్వ్‌డ్ స్థలాన్ని కొందరు వైసిపి బడా బాబులు ఇటీవల ప్లాట్లుగా విభజించారు. గుట్టుచప్పుడు కాకుండా ఈ ప్లాట్లను కొంతమంది లబ్ధిదారులకు అనధికార విక్రయాలు చేసి పెద్దఎత్తున సొమ్ములు చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విషయం తెలుసుకున్న కాలనీవాసులు కాలనీ అవసరాల నిమిత్తం కేటాయించిన రిజర్వ్ స్థలాన్ని ప్లాట్లుగా విభజించొద్దని పట్టుపట్టారు. సిపిఎం నేతలు ఆందోళన నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రాలు అందించారు. దీంతో గతంలో ఈ ప్రక్రియ ఆగిపోయింది. ఇటీవల ఈ రిజర్వ్‌డ్ స్థలం విషయంలో కాలనీవాసులకు, వైసిపి బడా బాబులకు మధ్య ఒకటి రెండు సార్లు వాగ్వివాదం చోటు చేసుకుంది. శుక్రవారం స్థానిక ఎంఎల్ఎ శ్రీరంగనాథరాజు కాలనీ పరిశీలనకు వచ్చి రిజర్వ్‌డ్ స్థలంలో విభజించిన ఫ్లాట్లకు సరిహద్దు రాళ్లు వేయించారు. దీంతో ఎంఎల్ఎ రంగనాథరాజుకు కాలనీవాసులకు మధ్య కొంత వాగ్వివాదం చోటుచేసుకుంది. సమాచారం తెలుసుకున్న పెనుమంట్ర పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు. విషయాన్ని ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులకు మరోసారి ఫిర్యాదు చేస్తామని కాలనీవాసులు చెప్పారు.

ఆలయానికి సంబంధించిన షాపుల
వేలం పాటలో ఉద్రిక్తత

పెట్రోల్ పోసుకుని వ్యాపారి ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - నరసాపురం

పెట్రోల్ పోసుకుంటున్న వ్యాపారి

నరసాపురం కపిల మల్లేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన షాపు వేలం పాటలో ఉద్రిక్తత నెలకొంది. పట్టణంలోని కపిల మల్లేశ్వరస్వామి ఆలయానికి చెందిన 11 షాపులకు వేలంపాట నిర్వహించారు. ఈ క్రమంలో వేలంపాటను నిర్వహించాలని పాటదారులు, వాయిదా వేయాలని ప్రస్తుతం దుకాణాల్లో ఉంటున్న వ్యాపారులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. దేవాదాయ శాఖాధికారులు పాటను నిర్వహించడానికి ప్రయత్నించారు. దీంతో అద్దాని శ్రీనివాస్ అనే వ్యాపారి పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. పోలీసులు అతడిని ఆసుపత్రికి తరలించారు. ఆలయ షాపులను అన్య మతస్తులకు ఎలా ఇస్తారంటూ పూర్వ లీజుదారులు ప్రశ్నించారు. అధికారులతో వాగ్వివాదానికి దిగారు. వాయిదా వేయాలని షాపు లీజుదారులు పట్టుబట్టడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పాటను వాయిదా వేస్తున్నట్లు దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వర్ధినీడి వెంకటేశ్వరరావు, ఇఒలు పులగం వేణుగోపాల్, డి.రామకృష్ణంరాజు ప్రకటించారు. ఇప్పటికే ఫిబ్రవరి 14, ఫిబ్రవరి 27, మార్చి 15 మూడు సార్లు వాయిదా పడుతూ వస్తుంది.

వడలిలో ముగిసిన ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం

పెనుగొండ : విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని పెంపొందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే కళాశాల ముఖ్య ఉద్దేశమని ఎస్‌వికెపిఎస్‌రాజు ఆర్ట్స్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవివి.అప్పారావు అన్నారు. వడలి గ్రామంలో నిర్వహించిన జాతీయ సేవా పథకం ఏడు రోజుల ప్రత్యేక శిబిరాలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ సామాజిక సేవలో తమ కళాశాల ముందుంటుందన్నారు. వడలి సెక్రటరీ పి.ఎ.రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు, వాలంటీర్లకు, ప్రిన్సిపల్‌కు, ఎన్ఎస్ఎస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మీయ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

భీమవరం : తెలుగు రాష్ట్రాల్లో అమెరికాకు చెందిన ఎన్ఆర్ఐ ఆత్మీయ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని జనసేన రాష్ట్ర ప్రొటెక్షన్ ఛైర్మన్ మల్లీనీడి తిరుమలరావు (బాబి) అన్నారు. మండలంలోని తొందుర్రు, గొల్లవానితిప్ప గ్రామాల్లో ఆత్మీయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 70 మంది మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో మహిళ సాధికారత లక్ష్యంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. కాపు, ఎస్‌సి, బిసి, మైనార్టీ మహిళలకు గత 45 రోజులుగా శిక్షణా తరగతులు నిర్వహించి కుట్టుమిషన్లు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన ఎంపిటిసి సభ్యులు ఆరేటి వాసు, తాతపూడి రాంబాబు, బేతపూడి సర్పంచి తిరుమల యామినిదేవి, చేగొండి నాని, కొడవర్తి శివ, కొట్టు సురేష్, పెంటపాటి మురళి, కట్టా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో గ్లకోమా వారోత్సవాలు

పాలకొల్లు రూరల్ : లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అడ్డాల ప్రతాప్‌కుమార్ ఆధ్వర్యంలో అర్థకట్ల సచివాలయం వద్ద గ్లకోమా వారోత్సవాల సందర్భంగా శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతాప్‌కుమార్ మాట్లాడుతూ 35 నుంచి 40 ఏళ్ల వయస్సున్న ప్రతిఒక్కరూ కూడా కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆప్తాల్మిక్ అధికారి ఎంఆర్‌కె.రాజు మాట్లాడుతూ పాలకొల్లు ఏరియా హాస్పిటల్‌లో ఆధార్‌కార్డుతో ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైనవారికి కళ్లజోళ్లు, ఆపరేషన్ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, పిహెచ్ఎన్ పి.ఎలిజిబెత్, సూపర్‌వైజర్లు డి.కమల, ఎస్‌కె.అమలేశ్వరరావు, ఎఎన్ఎం టి.రూపాదేవి, ఎంఎల్‌హెచ్‌పి వి.శిరీష పాల్గొన్నారు.

BHIMAVARAM MUNICIPALITY
EXPRESSION OF INTEREST
Roc.No. 1905/2023-F2, Dated.14-03-2024
The BHIMAVARAM MUNICIPALITY has decided to hire an agency, where the agency collects the chicken waste from all chicken shops in Bhimavaram Municipality, transport it to their safe disposal facility. In this regard, the BHIMAVARAM MUNICIPALITY invites private sector parties/ agencies either individually or in consortium to submit non-binding Expressions of Interest (EOI) with regard to the proposed work.
Interested bidders can obtain EOI document from Public Health Department, Bhimavaram Municipality office and submit their proposals in office tender box tender bids from 16-03-2024 at 11.30 AM onwards.
1. Last date / time of submission of tenders: 23-03-2024 at 2.00 PM.
2. Date / time of opening of tenders: 23-03-2024, 3.00 PM
4. For Further details Contact: Commissioner, Bhimavaram Municipality, A.P.
Email: apusp3@rediffmail.com, Phone No. 08816-234284.
Sd/- COMMISSIONER
BHIMAVARAM MUNICIPALITY

అంగనవాడీ సూపర్‌వైజర్ మృతి

ప్రజాశక్తి - వీరవాసరం

మండలంలోని అంగన్‌వాడీ రాయకుదురు సెక్టార్ సూపర్‌వైజర్ జ్యోతిస్వర్ణలత శనివారం స్వగ్రామం వీరవాసరంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఆమెకు భర్త, వివాహమైన ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. 2002 నుంచి ఆమె ఐసిడిఎస్‌లో పని చేస్తున్నారు. స్వర్ణలత మృతదేహాన్ని ఐసిడిఎస్ ఆకివీడు, భీమవరం సిడిపిఒలు వాణివిజయ రత్నం, లక్ష్మీకాంతం, ఐసిడిఎస్ సిబ్బంది, వీరవాసరం మండలం అంగనవాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్, సిఐటియు నాయకులు ఆంజనేయులు సందర్శించి నివాళి అర్పించారు. సిపిఎం నాయకులు తమ సంతాపం వ్యక్తం చేశారు.

పోడూరులో 'ప్రజల వద్దకు పితాని'

ప్రజాశక్తి - పోడూరు

అవినీతి, అరాచక పాలనకు చరమగీతం పడాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ మంత్రి, టిడిపి అభ్యర్థి పితాని సత్యనారాయణ అన్నారు. ప్రజల వద్దకు పితాని కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోడూరులో పూజారిగరువులో ఆయన శుక్రవారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు.

'రాష్ట్రాభివృద్ధే జగన్ ధ్యేయం'

ప్రజాశక్తి - ఆచంట

రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగన్ పాలన సాగిస్తున్నారని సర్పంచి కోట సరోజినీ వెంకటేశ్వరరావు అన్నారు. ఆచంటలో ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.23.94 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని సర్పంచి కోట సరోజిని వెంకటేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందన్నారు.

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పదని మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ దాట్ల జగన్నాథరాజు అన్నారు. మండలంలోని పడాల వృద్ధాశ్రమంలో ఆయన పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పాస్‌పోర్టు పోయినది
ELUMARTHI LALITHA KUMARI అను నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు ది.05-10-2018న S5307368 నెంబరు గల పాస్‌పోర్టు మంజూరుచేసారు. సదరు పాస్‌పోర్టు జిరాక్స్ కాపీలు తీయించుకునేందుకు ది.04-03-2024న మా ఇంటి నుండి పాలకొల్లుటౌన్, మెయిన్‌రోడ్‌కు వెళ్తుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది. గాన, నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు అందించగలరని కోరుతున్నాను.
ELUMARTHI LALITHA KUMARI
W/o. Elumarthi Balaji
D.No. 2-62, Chintaparru, Tallacheruvu Road
Palakol Mandal, W.G.Dt. A.P.

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో (ఎక్సైజ్ కోర్టు), ఏలూరు
O.S. No. 482/2022
బిట్వీన్:
వినుకొండ మణికుమారి మరియొకరు -వాదులు
మరియు
వినుకొండ రాజ్‌కుమార్ మరియు ఇతరులు -ప్రతివాదులు
To:
Defendant No-1: Vinukonda Raj Kumar, S/o. late Daniel, H/M. A.a. 49 yrs, Coolie, D.No. 2-163/402, 19th Ward, Khandrikagudem, Eluru Mandal, Eluru Dist., A.P.
Defendant No-2: Vinukonda Madhavi, W/o. Raj Kumar, H/F.m., A.a. 45 yrs, House wife, D.No. 2-163/402, 19th Ward, Khandrikagudem, Eluru Mandal, Eluru Dist., A.P.
Defendant No-3: Vinukonda Lavanya, D/o. Raj Kumar, H/F.M., A.a. 19 yrs, Vacant, D.No. 2-163/402, 19th Ward, Khandrikagudem, Eluru Mandal, Eluru Dist., A.P.
Defendant No-4: Vinukonda Jahnavi, D/o. Raj Kumar, H/F.M., A.a. 18 yrs, Sdudent, D.No. 2-163/402, 19th Ward, Khandrikagudem, Eluru Mandal, Eluru Dist., A.P.
పై నంబరు దావాలో ప్రతివాదులయిన మీరు కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోకుండ కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 28-03-2024వ తేదీకి వాయిదా వేసినారు. కావున ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
CH.DURGA POORNIMA
Advocate, Eluru, Cell: 7386441140

పబ్లిక్ నోటీసు
ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్
(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ)
రి.నెం. ABC-CS/006/2015
H.O. : ABCCS Endowments Commissionerate Complex, Gollapudi, Vijayawada-521 225. Phone: 0866-6650307
B.O. : ABCCS , D.No.23B-5-96/1, R.R.Peta, ELURU-534 002, Ph: 08812-249787
ఈ ప్రకటనలోని వారి తాలూకు దిగువ ఉదహరించిన స్థిరాస్తిని సొసైటీ నందు తనఖా పెట్టి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు స్థిరాస్థి తనఖాపై సొసైటీ వారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు ఉన్న ఎడల ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖితపూర్వకముగా అభ్యంతరములను రిజిస్టరు పోస్టు విత్ ఎక్‌నాలెడ్జ్‌మెంటు ద్వారా మా సొసైటీకి తెలియపర్చవలసినదిగా కోరుతున్నాము.

Sl.No.	Applicant Name & Present Residence Address	Description of the Property
1	Sri. NANDIRAJU RAHI KIRAN, GL No. 58016 S/o NANDIRAJU SUBBA RAO Cell. 8247034884 / 9642006354	THE PROPERTY IN AN EXTENT OF 236.0 SQ.YDS OF HOUSE SITE ALONG WITH RCC ROOFED GROUND FLOOR & PART RCC ROOFED FIRST FLOOR RESIDENTIAL BUILDING THEREIN, IN T.S.NO.144/P, PLOT NO.11(P) & 12, BLOCK NO.7, DOOR NO. 24C-10-11/12, REVENUE WARD NO.23, ASST NO. 1075027182, SANTHOSH NAGAR, R R PET, ELURU, WEST GODAVARI DISTRICT. **Value Rs. 86,75,000/-**
2	Smt GORITI SRI VANI, GL No. 69710 W/o TENNETI VENKATA SRINIVASA RAO Cell : 8341845848 / 8985695385	THE PROPERTY AN EXTENT OF UNDIVIDED AND UNSPECIFIED SITE OF 40 SQ. YARDS OF SITE OUT OF 3595.85 SQ. YARDS OF SITE ALONG WITH RCC ROOFED RESIDENTIAL APARTMENT BUILDING IN SANJANA ESTATESUNDER THE NAME AND STYLE OF "VENKATESWARA NILAYAM", GROUND FLOOR, FLAT NO: 103, WITH PLINTH AREA OF 1325 SFT IN R.S.NO. 362/1,2 & 362/1, OLD DOOR NO. 6-239, NEW DOOR NO. 6-537, ASST NO. 1559, GOLLALAKODERU (V&P), PALAKODERU (M), W.G.DIST.534202 **VALUE RS. 46,35,000 /-**

Eluru
Dt.15-03-2024
AKELLA SURYA BHASKARA RAO
Asst. Branch Manager
Cell: 9281029465, 9177734925